ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 06.02.2026 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రతీ విద్యార్థికి తనదైన నేర్చుకునే శైలి ఉంటుందని, దానిపైనే పూర్తి విశ్వాసం ఉంచాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు జరిగిన పరీక్షా పే చర్చ కార్యక్రమంలో పిలుపునిచ్చారు.

2. ప్రపంచ ఆర్థిక రంగంలో మూడో స్థానంలో ఉన్న భారత్ ప్రథమ స్థానానికి చేరాలనే విజన్ తో వికసిత్ భారత్ లక్ష్యంతో బడ్జెట్ రూపకల్పన జరిగిందని కేంద్ర వినియోగదారులు, వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు.

3. రాష్ట్రంలో ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంపై ఈరోజు సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది.

4. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మధ్యాహ్నం నిజామాబాద్ జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

**పరీక్షా పే చర్చ**

పరీక్షా పే చర్చ 9వ ఎడిషన్ లో ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విద్యార్థులతో సంభాషించారు. పరీక్షల సమయంలో ఒత్తిడి, ఆందోళనను ఎలా అధిగమించాలో ప్రధానమంత్రి విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి విద్యార్థికి ఒక ప్రత్యేకమైన నేర్చుకునే శైలి ఉంటుందని , దానిపైనే పూర్తి విశ్వాసం ఉంచాలని సూచించారు. ఏ ఇద్దరు వ్యక్తులు ఒకేలా ఆలోచించరని నరేంద్రమోదీ గుర్తు చేశారు. ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు ఇచ్చే సూచనలను శ్రద్ధగా విని , లోతుగా అర్థం చేసుకోవాలని , అయితే ఇతరులను గుడ్డిగా అనుకరించకుండా తమ సొంత అనుభవాలతో ముందుకు సాగాలని ప్రధానమంత్రి అన్నారు. మార్గ దర్శకత్వం, ఆత్మవిశ్వాసం కలిసినప్పుడే నిజమైన ధైర్యం వస్తుందని ప్రధానమంత్రి చెప్పారు.

**బైట్ - PM-MODI-PPC-PAPER-PATTERN**

విద్యార్థుల నేర్చుకునే వేగాన్ని బట్టి ఉపాధ్యాయులు సున్నితంగా వ్యవహరించాలని మోదీ కోరారు. ఉపాధ్యాయుడు విద్యార్థి కంటే ఒక్క అడుగు ముందు ఉండాలి కానీ చాలా దూరం వెళ్ళకూడదని, అప్పుడే విద్యార్థికి ఆ మార్గదర్శకత్వం సులభంగా అనిపిస్తుందని చెప్పారు. విద్యా బోధనను వ్యవసాయంతో పోల్చిన ప్రధానమంత్రి.. రైతు విత్తనాలు చల్లే ముందు నేలను ఎలాగైతే సిద్ధం చేస్తాడో , ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల మనసులను అంతే ఓపికతో తీర్చిదిద్దాలని, అప్పుడే నేర్చుకున్న అంశాలు సహజంగా వేళ్ళూనుకుంటాయని అన్నారు.

ఎన్ఎస్డీ

**పరీక్షా పే చర్చ రియాక్షన్స్**

ఈరోజు ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిర్వహించిన పరీక్షా పే చర్చ 9వ ఎడిషన్ కు రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన వస్తోంది. వివిధ జిల్లాల్లోని పాఠశాలల్లో విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. కొంత మంది విద్యార్థులు తమ స్పందను తెలియజేస్తూ...

**బైట్ ... విద్యార్థులు**

**ప్రహ్లాద్ జోషి**

ప్రపంచ ఆర్థిక రంగంలో మూడో స్థానంలో ఉన్న భారత్ ప్రథమ స్థానానికి చేరాలనే విజన్ తో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ లక్ష్యంతో బడ్జెట్ రూపకల్పన చేయడం జరిగిందని కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. ఈరోజు హైదరాబాద్ లోని బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అన్ని రంగాలను సమాన ద్రుష్టితో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో క్రిటికల్ మినరల్స్, ఇండియన్ రైల్వేస్, నేషనల్ హైవేస్, పునరుత్పాదక ఇంధన రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చినట్లు వివరించారు. భారత్ ప్రపంచంలోనే ముందంజలో నిలవాలనే లక్ష్యంతో ఏఐ రంగానికి కీలక స్థానం కల్పించామన్నారు.

**బైట్ ... ప్రహ్లాద్ జోషి**

తెలంగాణలో వివిధ రంగాల అభి     వృద్ధికి సుమారు 12లక్షల కోట్ల రూపాయలు కేంద్రం కేటాయింపులు చేసిందని చెప్పారు. పన్నుల పంపిణీ  32 శాతం నుంచి 41 శాతంపెంచినట్లు తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో లోపాలు సరిదిద్ది ఆఖరి వ్యక్తి వరకు లబ్ది పొందేలా వంద శాతం డిజిటలైజేషన్ చేశామన్నారు.

ఎం.ఎస్.ఎం

**ఎమ్.ఎల్.ఏల ఫిరాయింపు**

తెలంగాణలో ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంపై     ఈరోజు సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. బీఆర్ఎస్ నుంచి  పలువురు ఎమ్మెల్యేలు  కాంగ్రెస్‌లోకి మారా రంటు దాఖలైన అనర్హత పిటిషన్లను జస్టిస్ సంజయ్ కరోల్   , జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్    లతో కూడిన ధర్మాసనం విచారించనుంది. గత విచారణలోనే స్పీకర్‌కు తగిన సమయం ఇచ్చామని గుర్తు చేసిన ధర్మాసనం ,  పిటిషన్ల విచారణను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించింది. స్పీకర్

కార్యాలయం ఇప్పటి వరకు తీసుకున్న నిర్ణయాలపై పూర్తి స్థాయి సమాచారాన్ని సమర్పించాలని స్పష్టం చేసింది.

పిటిసి, హైదరాబాద్

**రేవంత్ నిజామాబాద్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు నిజామాబాద్ జిల్లాలో పర్యటిస్తారు. మధ్యాహ్నం బర్దీపూర్ చేరుకొని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తారు. అనంతరం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.

జీఎస్

**సీఈఓ**

రానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ – SIR ను దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రంలోని ప్రతి పోలింగ్ స్టేషన్‌కు కనీసం ఒక బూత్ లెవల్ ఏజెంట్ ను నియమించాలని రాజకీయ పార్టీలను తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి కోరారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిన్న నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 12 రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతోందని , తెలంగాణలో షెడ్యూల్ ఏప్రిల్, మే నెలలో ప్రకటించే అవకాశం ఉందని చెప్పారు. అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చేలా బూత్ స్థాయిలో బలమైన సమన్వయం అవసరమని సీఈఓ స్పష్టం చేశారు.

డెస్క్

**ఆర్బీఐ**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కీలక వడ్డీరేట్లను యథాతథంగా ఉంచింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఈ ఉదయం వెల్లడించారు.

డెస్క్

**రాజన్న సిరిసిల్ల జిల్లా బైట్**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన విబీ జీ రామ్ జీ పథకంలో పని దినాలను 125 రోజులకు పెంచడం ప్రతీ కూలికి లాభదాయకమని , రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన కట్కూరి ఆనందం ఆకాశవాణికి చెప్పారు.

సౌండ్ బైట్ ... కట్కూరి ఆనందం

పిటిసి, సిరిసిల్ల

**మంత్రి వివేక్**

అభివృద్ధి, సంక్షేమం ప్రధాన లక్ష్యంగా ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్నామని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. మంచిర్యాల జిల్లా , క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారంలో మంత్రి మాట్లాడుతూ...

(సౌండ్ బైట్...మంత్రి వివేక్ వెంకటస్వామి)

పిటిసి, మంచిర్యాల

**బండి సంజయ్**

కరీంనగర్ నగరానికి నిరంతరాయంగా నీళ్లను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి 134 కోట్ల రూపాయలను తీసుకొస్తే... బీఆర్ఎస్ , కాంగ్రెస్ ప్రభుత్వాలు సక్రమంగా వినియోగించలేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా పలు ప్రాంతాల్లో కేంద్ర మంత్రి బిజెపి అభ్యర్థుల తరఫున ప్రచారం చేశారు.

పిటిసి, కరీంనగర్

**కవిత**

హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని ఆర్టీసీ కల్యాణ మండపంలో ఈనెల 12వ తేదీన ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వెల్లడించారు. ఈ ఉదయం సభకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించిన అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ఉద్యమకారులు ఈ సభలో పాల్గొంటారని తెలిపారు.

డెస్క్

**ఫ్లాగ్ మార్చ్**

రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో నిన్న ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు ఎస్‌హెచ్‌వో గోపగాని గురువయ్య తెలిపారు. జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ సిబ్బంది, జగద్గిరిగుట్ట పోలీస్ సిబ్బంది ఫుట్ ప్యాట్రోలింగ్ నిర్వహిస్తూ అనుమానాస్పద కదలికలపై నిఘా ఉంచినట్లు వెల్లడించారు. ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడానికి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని , ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని గురువయ్య కోరారు.

డెస్క్

**మున్సిపల్ ఎన్నికలు**

వరంగల్, హనుమకొండ జిల్లాల్లోని మూడు మున్సిపాలిటీలలో ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. పరకాలలో వంద మంది అభ్యర్థులు పోటీ చేస్తుండగా , వారిలో 28 మంది 35 సంవత్సరాల లోపు వయసు ఉన్నవారు కాగా , నర్సంపేట మున్సిపాలిటీలో పోటీ చేస్తున్న 120 మందిలో 26 మంది యువజనులు ఉన్నారు.

పిటిసి, వరంగల్

**నిర్మల్**

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఎమ్.ఐ.ఎమ్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ అధ్యక్షుడు , హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. నిన్న నిర్మల్, బైంసాలలో ఎన్నికల సభల్లో ఆయన మాట్లాడారు.

పిటిసి, నిర్మల్

**ఎస్సీ స్టడీ సర్కిల్లో ప్రవేశాలకు దరఖాస్తులు**

రాష్ట్ర ఎస్సీ స్టడీ సర్కిల్స్ లో శిక్షణ కోసం ప్రవేశాలకు ఈనెల 22వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని నల్లగొండ జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి శశికళ ఒక ప్రకటనలో తెలియజేశారు.

పిటిసి, నల్గొండ

**కేంద్ర ప్రభుత్వ నిధులతోనే స్థానిక సంస్థల అభివృద్ధి**

ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ లో ఎంపి గొడం నగేష్ , సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు – బిజెపి అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

పిటిసి, అసిఫాబాద్

**వరంగల్**

భద్రకాళి ఆలయ మాఢవీధుల నిర్మాణంలో ఇళ్ళు కోల్పోతున్న కుటుంబాలకు ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ భరోసా ఇచ్చారు.

పిటిసి, వరంగల్

**భద్రాద్రి కొత్తగూడెం**

నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ జిల్లా , ఆస్పిరేషనల్ మండలం కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గుండాల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమాన్ని నిర్వహించారు.

పిటిసి, భద్రాద్రి కొత్తగూడెం

**గేట్**

దేశవ్యాప్తంగా గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్టు ఇన్ ఇంజినీరింగ్ (గేట్)-2026 ఆన్‌లైన్ పరీక్షలు రేపటి నుంచి మొదలు కానున్నాయి.

డెస్క్